
అభయాంజనేస్వామి దేవాలయ ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే

ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠలో ఎమ్మెల్యే మాధవరం

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): మూసాపేట డివిజన్ మోతినగర్, అవంతినగర్‌తోటలో అభయాంజనేయ దేవాలయ ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు మూడు రోజులుగా కొనసాగుతున్నాయి. శనివారం ఉదయం 11.25కు ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, కాలనీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యదర్శి సత్యనారాయణతో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్

మూసాపేట అభయాంజనేయస్వామి ఆలయ ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠలో బీజేపీ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ బీజేపీ నాయకులతో పాల్గొన్నారు.


కూకట్‌పల్లి ప్రసన్న వేంకటేశ్వర దేవాలయంలో సుదర్శన హోమంలో పాల్గొన్న భక్తులు

ఆలయంలో మహా సుదర్శన హోమం

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ప్రసన్న వేంకటేశ్వరాలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం మహాసుదర్శన హోమం నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ బీ.డీ. రామారావు తెలిపారు. ఉదయం 9 నుంచి శ్రీరామనుజసహిత ఆళ్వార్ల అష్టోత్తర శతనామపూజ, సాయంత్రం కల్యాణమూర్తుల తిరువీధి ఉత్సవం, ప్రణయ కలహోత్సవం కనుల పండగగా జరిగినట్లు తెలిపారు. ప్రధాన అర్చకులు పృథ్వీకృష్ణ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఆదివారంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నట్లు తెలిపారు. సుదర్శనహోమంలో 32 జంటలు పాల్గొని పూజలు నిర్వహించారు.

ప్రత్యేక పూజా కార్యక్రమాలు



బాలాజీనగర్‌లో నూతనంగా నిర్మించిన వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాల్లో భాగంగా శనివారం హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు హాజరయ్యారు.

- కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి)

కమ్యూనిటీహాలును సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించాలి


వాదించుకుంటున్న కాంగ్రెస్ నేతలు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు

అల్లాపూర్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని వివేకానందనగర్ కాలనీ కమ్యూనిటీ హాలు విషయం వివాదానికి దారితీసిందా అన్న ప్రశ్న ఉత్పన్నమౌతోంది. డివిజన్ ఏర్పాటు తరువాత అల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయాన్ని అప్పట్లో తాత్కాలికంగా వివేకానంద నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేశారు. కాలనీ సంక్షేమ సంఘం సభ్యుల సామాజిక అవసరాలకు వినియోగించే విధంగా ఆయా భవనాన్ని కాలనీకే అప్పజెప్పాలంటూ అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొయినుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం ఆందోళన చేశారు. ఇటీవల కాలనీ సంక్షేమ సంఘానికి జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన బొల్లు శ్రీనివాస్ రావును ఇదే విషయమై ప్రశ్నించగా, తాము కూడా కమ్యూనిటీ హాలు భవనాన్ని కాలనీ అవసరాలకు వినియోగించాలన్న ఉద్దేశంతో ఉన్నామని, ప్రస్తుతానికి ఒక గది, క్రమేపి భవనం వినియోగంలోకి తీసుకొస్తామని ఆందోళనకారులను శాంతపరచారు.



ప్రముఖ కవి సాంబమూర్తి రచించిన విశ్వమాత దీర్ఘవచన కావ్యాన్ని ఆకాశవాణి విశ్రాంత కార్యనిర్వహణాధికారి శ్రీ సుధామ కూకట్‌పల్లి భారత్ వికాస్ పరిషత్ సత్సంగ్ హాల్ ను శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు భవానీదేవితో పాటు పలువురు సాహితీవేత్తలు పాల్గొన్నారు.

- కూకట్‌పల్లి, (ఆంధ్రజ్యోతి)



జనసేన కార్యాలయంలో సంబరాలు

తెలంగాణలో జనసేన పార్టీకి ఈసీ గుర్తింపు ఇవ్వడాన్ని పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ స్వాగతించారు. ఈ మేరకు శనివారం కేపీహెచ్‌బీ ఐదో ఫేజ్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వీట్లు పంచుకుని, సంబరాలు చేసుకున్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి)

అంతా మా ఇష్టం..!

జంట సర్కిళ్ల పరిధిలో ఇష్టారాజ్యంగా సెల్లార్ తవ్వకాలు

- ఎటువంటి పర్మిషన్లు లేకుండా ఏడు, ఎనిమిది ఫ్లోర్లు నిర్మాణాలు
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు


కేపీహెచ్‌బీ ఆరోఫేజ్- తొమ్మిదో ఫేజ్ రత్నదీప్ సూపర్ మార్కెట్ పక్కనే సెల్లార్ తవ్వకం


ప్రగతినగర్ రోడ్డు అడ్డగుట్టలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న సెల్లార్

కేపీహెచ్‌బీకాలనీ/ హైదర్‌నగర్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ అనుమతులు తీసుకున్న దానికి వాస్తవంగా భవనాలు నిర్మిస్తున్న దానికి పొంతనే లేదని చెప్పవచ్చు. జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో ఇష్టారాజ్యంగా సెల్లార్లు తవ్వి బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నా పట్టించుకునే వారే లేరు. 111, 263, 311, 400 గజాల్లోపు ఉన్న వాటిలో సైతం సెల్లార్లు తవ్వేసి ఏడు, ఎనిమిది ఫ్లోర్లు నిర్మిస్తున్నారు.

పైసామే పరమాత్మ

కేపీహెచ్‌బీ, బాలాజీనగర్, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ డివిజన్ల పరిధిలో ఇష్టారాజ్యంగా సెల్లార్లు తవ్వేశారు. నిర్మాణాన్ని అడ్డుకునేది ఎవరని భవన నిర్మాణదారులు సవాల్ విసురుతున్నా జీహెచ్‌ఎంసీ అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరించడంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకటి, రెండు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటూ నిర్మాణ దారుల నుంచి అందిన కాడికి దండుకొని వారికి సహకరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. కేపీహెచ్‌బీ సర్దార్ పటేల్‌నగర్, ఐదోఫేజ్, ఆరోఫేజ్, బాలాజీనగర్, 15వ ఫేజ్, కైత్లాపూర్ మెయిన్‌రోడ్డులో సెల్లార్లు ప్రమాదకరంగా ఉన్నా.. వారిని హెచ్చరించడానికి సైతం టౌన్‌ప్లానింగ్ అధికారులు జంకుతున్నారంటే ఏ మేరకు ముడుపులు ముడుతున్నాయో తెలుసుకోవచ్చు. దీనికి అధికార యంత్రాంగమే బాధ్యత వహించాల్సి వస్తుందని కేపీహెచ్‌బీ ఈడబ్ల్యూఎస్ నివాసితులు సర్కిల్ ఉన్నతాధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదు.

వర్షం పడితే సెల్లార్లు మునకే

కేపీహెచ్‌బీ ఐదు, ఆరు, 15వ ఫేజ్‌లలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సెల్లార్లు భవిష్యత్తులో ప్రమాద ఘంటికలు అని చెప్పవచ్చు. భారీ వర్షాలు పడితే సెల్లార్లు మునగడం ఖాయం. ఎటువంటి అనుమతులు లేకుండా సెల్లార్లు తవ్వుతున్నా, నిర్మాణాలు చేపడుతున్నా వాటిని సీజ్ చేయడానికి అధికారులు వెనకడుగు వేయడంలో మతలబు ఏంటో అర్థం కావడం లేదు. న్యాక్ ఇంజనీర్ల నుంచి పక్కా సమాచారం ఉన్నా ఆయా భవనాల్లో నిర్మాణ విస్తీర్ణం ఆధారంగా బేరాలు కుదుర్చుకొని సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు ఆమ్యామ్యాలు పుచ్చుకొని ఎవరైనా ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా వదిలేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి.

> **తవ్విన వాటికి నోటీసులు ఇస్తాం**
>
> జీహెచ్‌ఎంసీ నుంచి అనుతులు లేకుండా సెల్లార్లు తవ్వడానికి వీల్లేదు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణదారులు వ్యవహరిస్తే ఆయా సెల్లార్లు తవ్విన వారిని గుర్తించి వెంటనే నోటీసులు జారీ చేస్తాం. జీహెచ్‌ఎంసీ యాక్ట్ ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటాం
>
> - మెహ్రా, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ, మూసాపేట్ సర్కిల్

పరిశోధన అవసరాలకు ఇన్‌ఫ్లిబ్‌నెట్

- రీసెర్చ్ స్కాలర్స్ అవసరాలకు సింగిల్ పాయింట్ యాక్సెస్
- జేఎన్‌టీయూ ఐక్యూఏసీ డైరెక్టర్ గిరిధర్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): దేశంలోని ఉన్నత విద్యా సంస్థల్లో జరిగే పరిశోధన అవసరాలకు, పరిశోధకులకు స్థిరమైన మద్దతును అందించేందుకు ఇన్‌ఫ్లిబ్‌నెట్ (ఇన్ఫర్మేషన్ లైబ్రరీ నెట్‌వర్క్) సింగిల్ పాయింట్ యాక్సెస్‌ను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) అందుబాటులోకి తెచ్చిందని జేఎన్‌టీయూ ఇంటర్నల్ క్వాలిటీ అసెస్‌మెంట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ గిరిధర్ తెలిపారు. వర్సిటీలోని యూజీసీ ఆడిటోరియంలో రీసెర్చ్ స్కాలర్స్ కోసం నిర్వహిస్తున్న వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడుతూ.. ఇన్‌ఫ్లిబ్‌నెట్ సెంటర్ ద్వారా పరిశోధనలకు అవసరమైన లిటరేచర్‌ను శోధించడం, నిల్వచేయడం, నిర్వహించేందుకు ఇన్‌ఫ్లిబ్‌నెట్ ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేసిందన్నారు. మిలియన్ల కొద్దీ స్కాలర్స్‌కు అవసరమైన సమాచారాన్ని అందించడమే లక్ష్యంగా ఇన్‌ఫ్లిబ్‌నెట్ సెంటర్ వేదికలను రూపొందించారని, శుద్ధ్ సింధు, గంగ, గంగోత్రి, చక్ర, శుద్ధి, పీజీ పాఠశాల, విద్వాన్ వంటి వేదికల ద్వారా పరిశోధనకు అవసరమైన తాజా టూల్స్‌ను, అవసరమైన మద్దతును ఈ వేదిక నుంచి పొందేందుకు వీలు కల్పించారని వెల్లడించారు. పరిశోధనను మెరుగ్గా నిర్వహించడం, కీలక అంశాలపై అవగాహన, గైడ్, పరిశోధకుల మధ్య ఇంటరాక్టివ్ ప్లాట్‌ఫారమ్‌ను అందించడానికి కూడా ఈ సెంటర్ తోడ్పడనుందని పేర్కొన్నారు. యూనివర్శిటీలలో పరిశోధన ధోరణిని అర్థం చేసుకోవడానికి, కార్యకలాపాల నిర్వహణ కోసం ఒక పోర్టల్‌ను అందించడం రీసెర్చ్ స్కాలర్స్‌కు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. సోషల్ సైన్సెస్, ఫైన్‌ఆర్ట్స్, నాచురల్ అండ్ మ్యాథమేటిక్స్ సైన్సెస్ వంటి సుమారు 70 అంశాల్లో పరిశోధనలకు అవసరమైన సమాచారాన్ని నిపుణులో ఇన్‌ఫ్లిబ్‌నెట్ పోర్టల్‌లో పొందుపరిచారని వెల్లడించారు. సుమారు 1,150 విద్యా సంస్థలకు చెందిన 1.79లక్షల మంది స్కాలర్స్ ఈ పోర్టల్ ద్వారా సేవలు పొందుతున్నారని చెప్పారు. ఇన్‌ఫ్లిబ్‌నెట్ పోర్టల్‌లో మొత్తం 5.85 లక్షల థీసిస్ అందుబాటులో ఉన్నాయని, ఇందులో జేఎన్‌టీయూ నుంచి 2,074 థీసెస్‌ను అప్‌లోడ్ చేశామన్నారు. కొత్తగా పీహెచ్‌డీ అడ్మిషన్లు పొందిన రీసెర్చ్ స్కాలర్స్ తమ పరిశోధనలను మరింత నాణ్యతగా పూర్తిచేసేందుకు ఇన్‌ఫ్లిబ్ నెట్ సెంటర్ ఉపకరిస్తుందని సూచించారు.

ఉచితంగా రీసెర్చ్ సాఫ్ట్‌వేర్ సర్వీస్

దేశంలోని అన్ని విద్యా సంస్థలకు పరిశోధనలకు సంబంధించి అవసరమైన సాఫ్ట్‌వేర్ సర్వీసెస్‌ను అందుబాటులో ఉంచారు. హెచ్‌ఆర్ వ్యవస్థ, కోర్సు నిర్వహణ, గ్రాంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఇన్‌స్టిట్యూషనల్ రిపోజిటరీ, ఓపెన్, కమర్షియల్ సైటేషన్ డేటాబేస్‌లు, ప్రస్తుత పరిశోధన నిర్వహణ వ్యవస్థను ఏకీకృతం చేయడానికి ఇది సహకరిస్తుంది. ఈ పోర్టల్‌లో ఉన్న సమాచారాన్ని సాంఘిక శాస్త్రాలు, కళలు, లలిత కళలు, మానవీయ శాస్త్రాలు, సహజ గణిత శాస్త్రాలు, భాషాశాస్త్రం, భాషల అన్ని విభాగాలలో విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యా సంస్థలలో పనిచేస్తున్న సబ్జెక్టు నిపుణులు అభివృద్ధి చేశారు.

> **అందుబాటులో ప్రధాన డేటాబేస్**
>
> ఇన్‌ఫ్లిబ్‌నెట్ ప్లాట్‌ఫామ్‌పై విద్వాన్ పేరిట దేశంలోని బోధన, పరిశోధనలో విద్యా సంస్థలు, ఆర్‌అండ్‌డీ సంస్థల్లో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు, ఇతర ఫ్యాకల్టీ సభ్యుల ప్రొఫైల్స్‌తో ప్రధాన డేటాబేస్‌ను అందుబాటులో ఉంచారు. వివిధ రంగాలకు చెందిన నిపుణుల నేపథ్యం, చిరునామా, వారి అనుభవం, స్కాలర్స్ ప్రచురణలు, నైపుణ్యాలు, విజయాలు, గుర్తింపు మొదలైన ముఖ్యమైన సమాచారాన్ని అందిస్తుంది. నేషనల్ మిషన్ ఆన్ ఎడ్యుకేషన్ ఆర్థిక సహకారంతో ఈ ఇన్ఫర్మేషన్ లైబ్రరీ నెట్‌వర్క్ సెంటర్ (ఇన్‌ఫ్లిబ్‌నెట్)లో డేటాబేస్‌ను అభివృద్ధి చేశారు. ఇక్కడ ఎవాల్యుయేషన్ విధానాలను కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలు, నిపుణుల పర్యవేక్షణలో డేటాబేస్ భద్రంగా ఉండనుంది.

కల్యాణం కమణీయం


రుక్మిణీ సమేత వేణుగోపాలస్వామి

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : గోవర్ధనగిరి వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో కల్యాణం నిర్వహించారు. మాఘశుద్ధ ఏకాదశి ని పురస్కరించుకొని శనివారం వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య రుక్మిణీ వేణుగోపాల స్వామి కల్యాణం జరిగింది. పెద్దసంఖ్యలో భక్తజనం పాల్గొని కల్యాణాన్ని వీక్షించారు. తీర్థప్రసాదాల అనంతరం మధ్యాహ్నం అన్న సమారాధన చేశారు.


కేపీహెచ్‌బీలోని ప్రభుత్వ మీసేవా కేంద్రంలో తెలుసుకుంటున్న ప్రజలు

కొత్త రేషన్‌కార్డుల కోసం ఎదురు చూపులు

- ప్రకటన ఇచ్చినా ప్రయోజనం లేకపాయే!

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): రేషన్‌కార్డుల కోసం ఏడాది కాలంగా ఎదురుచూస్తున్న వారికి మరోసారి నిరాశే ఎదురైంది.ప్రజాపాలనలో ఆరు గ్యారంటీల్లో రేషన్‌కార్డు లేదు. కానీ తెల్లకాగితంపై రాసివ్వమంటే కూకట్‌పల్లి నియోజకవర్గంలో వేలమంది దరఖాస్తు చేసుకున్నా ఇప్పటికీ అతీగతీ లేదు. 2024 చివర్లో జరిగిన సమగ్ర కుటుంబ సర్వేలో తెల్లరేషన్ కార్డు లేదని రాసిచ్చినా దానికి జవాబు లేదు. తాజాగా ఈ నెల 7న సివిల్ సప్లయ్ కమిషన్ కొత్త రేషన్ కార్డులు, ఉన్న వాటిలో మార్పుచేర్పులకు అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో పేద ప్రజలు ఎంతో సంతోషించారు. దీన్ని చూసిన జనం మీ సేవా కేంద్రాలకు శనివారం పరిగెత్తారు. కానీ మాకు ఎలాంటి సమాచారం లేదు. ఎప్పుడు ఇస్తారో మాకే తెలియదంటూ మీసేవ కేంద్రాల వారు జవాబు ఇవ్వడంతో వచ్చిన వారు నిరాసతో వెనుదిరిగారు. కేపీహెచ్‌బీ, బాలాజీనగర్ డివిజన్ల పరిధిలోని ప్రభుత్వ మీసేవాతో పాటు ప్రైవేటు మీసేవా కేంద్రాలకు వచ్చారు. కొన్ని చోట్ల దరఖాస్తులు కూడా ఇవ్వగా ఆన్‌లైన్‌లో ఎంటర్ చేద్దామంటే ఆప్షన్ లేకపోవడంతో విషయం చెప్పి వారిని పంపించామని ఓ ప్రైవేటు మీ సేవా సెంటర్ ఉద్యోగి తెలిపారు. గతంలో పెట్టుకున్న వాటికే గతిలేదు.. ఏదో స్థానిక సంస్థలకు ఎన్నికల సమయం వచ్చిందని ఆప్షన్ ఇచ్చి ఉంటారని ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ వెనుదిరగడం కన్పించింది.

సీజ్ చేసినా పనులు యథాతథం!


ఈడబ్ల్యూఎస్‌భవనాన్ని సీజ్ చేసినా పనులు చేస్తున్న కార్మికులు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాప్ ఎదురుగా ఈడబ్ల్యూఎస్‌లో 66 గజాల్లో ఎనిమిది ఫ్లోర్స్ నిర్మిస్తుండటంపై స్థానికుల ఫిర్యాదు మేరకు గతనెలలో జీహెచ్‌ఎంసీ మూసాపేట్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు సీజ్ చేశారు. తాజాగా అదే భవనంలో పనులు చేస్తున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సీజ్ చేసిన భవనాల్లో పనులు చేయడంపై రెండు నెలల క్రితం వసంతనగర్‌లో నలుగురు నిర్మాణ దారులపై కేసులు పెట్టిన అధికారులు.. ఇక్కడి భవన నిర్మాణ దారుడిపై చర్యలు తీసుకోవడానికి ఎందుకు జంకుతున్నారో అర్థం కావడం లేదు.

ఢిల్లీలో ఘనవిజయంతో బీజేపీ సంబరాలు


కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయం వద్ద బీజేపీ శ్రేణుల సంబరాలు


వివేకానందనగర్ కూడలిలో పరస్పరం మిఠాయిలు తినిపించుకుంటున్న బీజేపీ నేతలు నార్లపురం శ్రీనివాస్, గోనెల సుదర్శన్, వెంకటరాంరెడ్డి

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో బీజేపీ ఘనవిజయం సాధించిందని ఇక తెలంగాణలో జరిగే గల్లీ ఎన్నికల్లోనూ విజయం మాదే అని కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు, బీజేపీ రాష్ట్రకార్యవర్గసభ్యుడు ఆర్యన పల్లి సూర్యరావు, వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. శనివారం కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయం వద్ద సంబరాలు జరుపుకుని మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, 27ఏళ్ల అనంతరం ఢిల్లీలో బీజేపీ 48 సీట్లు కైవసం చేసుకుందని, దేశ ప్రజలందరూ బీజేపీ వైపే చూస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. అవినీతి నిర్మూలనే లక్ష్యం అంటూ ఆమ్‌ఆద్మీ పేరుతో ప్రజల్లోకి వెళ్లిన అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ ప్రజలు గుణపాఠం చెప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు పూర్తిగా తిరస్కరించారని ఎద్దేవా చేశారు. వికాసిత్ భారత్ పేరుతో ప్రధాని మోదీ తీసుకుంటున్న నిర్ణయాలతో అక్కడి ప్రజలు బీజేపీ వైపు మొగ్గుచూపారన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా శ్రీనివాస్‌గౌడ్, కిరణ్, గురుప్రసాద్, మహిళానాయకులు కృష్ణప్రియ, రేణుక, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ పీఠంపై విజయంతో బీజేపీ హర్షం

అల్లాపూర్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించిన సందర్భంగా అల్లాపూర్‌లోని ఆ పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. దేశ రాజధాని బీజేపీ కైవసం యావద్భారతావనికి శుభసంకేతం అని కూకట్‌పల్లి బీజేపీ ఓబీసీ మోర్చా కార్యదర్శి గోనెల సుదర్శన్ ముదిరాజ్ పేర్కొన్నారు. వివేకానందనగర్ కాలనీలోని ప్రధాన కూడలిలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద మరో బీజేపీ నేత నార్లపురం శ్రీనివాస్ ఏర్పాటు చేసిన విజయోత్సవ కార్యక్రమంలో మిఠాయిలు పంచి, బాణాసంచాతో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వెంకటరాంరెడ్డి, రామరాజు, ఆంజనేయులు, నాగరాజు, సత్యనారాయణ, జిత్తు, కృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విజయంపై భాజాపా సంబరాలు



ఢిల్లీలో భాజాపా విజయంపై ఆ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతారావు ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విజయోత్సవాలకు ఆయన హాజరై స్వీట్లు తినిపించుకుని, బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. మోదీ విజన్‌తో దేశమంతా అభివృద్ధి జరగాలని ప్రజలు కోరుకుంటూ ఓటర్లు భాజాపాకు పట్టం కట్టారన్నారు. - కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి)

టెంపుల్ బస్టాప్‌లో బీజేపీ సంబరాలు



ఢిల్లీలో బీజేపీ విజయం సాధించడంపై ఆ పార్టీ కేపీహెచ్‌బీ డివిజన్ నాయకులు ప్రీతం రెడ్డి ఆధ్వర్యంలో శనివారం టెంపుల్ బస్టాప్‌లో సంబరాలు చేసుకున్నారు. బాణసంచా కాల్చి, డప్పులు వాయిస్తూ, స్వీట్లు తినిపించుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు. - కేపీహెచ్‌బీకాలనీ, (ఆంధ్రజ్యోతి)

అప్పు తీర్చలేక తల్లి ఆత్మహత్య


కనకరత్నం (ఫైల్)

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : కూతురు పెళ్లి కోసం తెచ్చిన అప్పు తీర్చలేక ఓ తల్లి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై దీక్షిత తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని తూర్పు గోదావరి జిల్లాకు చెందిన బీశెట్టి కనకరత్నం (46) భర్త సత్తిబాబు కూకట్‌పల్లిలోని సుమిత్రానగర్‌లో ఓ ఇంటికి వాచ్‌మన్‌గా పనిచేస్తున్నారు. కుమారుడు మేస్త్రీ పనిచేస్తుండగా.. ఆమె ఇంటి వద్దనే ఉంటూ ఇంటి పనులు చూసుకుంటోంది. కొన్నేళ్ల క్రితం కూతురు పెళ్లి కోసం చేసిన అప్పులు తీర్చలేక మనోవేదనకు గురవుతూ, ఆమె బాధపడుతుండేది. ఇదే క్రమంలో శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమె నివాసం ఉండే గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


మూసాపేటలో టెన్త్ పరీక్షలపై విద్యార్థులకు సూచనలు ఇస్తున్న కార్పొరేటర్ మహేందర్

పరీక్షా సమయంలో ఒత్తిడికి లోనుకావద్దు

కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): వచ్చే నెలలో జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఒత్తిడికి లోనుకావద్దని మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అన్నారు. శనివారం మూసాపేట పరిధిలోని పాటిదర్‌భవన్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన సుమారు వేయి మంది 10వ తరగతి విద్యార్థులకు పది పరీక్షలపై మాగ్నకార్ట ఫౌండేషన్‌వారి సహకారంతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెడు అలవాట్లకు బానిసలు కాకుండా తల్లిదండ్రులకు పేరు తెచ్చేలాగా మార్కులు తెచ్చుకోవాలన్నారు. మన లక్ష్యం నెరవేరేవరకు విశ్రమించకుండా చదవాలని, పరీక్షల సమయంలో ప్రశాంతంగా ఉండాలని సూచించారు. ఇప్పుడు ఉన్నసమయంలో ఒక క్రమ పద్ధతిలో చదువుకోవాలని అప్పుడే అనుకున్న మార్కులు సాధించవచ్చన్నారు. ఎవరైనా టెన్త్‌లో ఉత్తమ ర్యాంకులు తెచ్చుకుని ఉన్నత చదువులు చదువుకునే వారికి తప్పక సాయం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాగ్నకార్ట ఫౌండేషన్ సభ్యులు భవాణి, డాక్టర్ ఆర్‌కే.మూర్తి, బీజేపీ నాయకులు రవిగౌడ్, ప్రశాంత్‌రెడ్డి, అబ్బాస్, కృష్ణ యాదవ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.


నిర్మాణ పనులను పరిశీలిస్తున్న డీఈ ఆనంద్

లింగంపల్లి రైల్వే బ్రిడ్జి వద్ద పనుల పరిశీలన

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

చందానగర్, ఫిబ్రవరి8 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి కథనానికి జీహెచ్ఎంసీ అధికారులు స్పందించారు. శనివారం 'అండర్ బ్రిడ్జి నాలా.. కష్టాలిలా'.. అనే శీర్షికతో వెలువడిన కథనానికి జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి సర్కిల్ 20 డీఈ ఆనంద్ లింగంపల్లి రైల్వే బ్రిడ్జి వద్ద కొనసాగుతున్న నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిర్మాణ పనులకు కొన్ని ఆటంకాలు రావడంతో అలస్యంగా పనులు జరుగుతున్నాయి. ఇప్పుడు వేగవంతంగా పనులు నిర్వహించి ప్రజా రవాణాను మెరుగు పరుస్తామని తెలిపారు.


చెరువులోని నీటిని సేకరిస్తున్న హైడ్రా విభాగం అధికారిణి

తెల్లాపూర్ చెరువులో కలుషిత నీటి సేకరణ

రామచంద్రాపురం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ ప్రేమికుల ఫిర్యాదుతో సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండల పరిధిలోని తెల్లాపూర్ మేళ్ల చెరువులో కలుషిత నీటిని హైడ్రా అధికారులు శనివారం సేకరించారు. వివరాల్లోకి వెళితే.. తెల్లాపూర్ మేళ్ల చెరువును కొందరు కబ్జా చేసి అక్రమనిర్మాణాలు చేపట్టారని, వెంచర్ల నుంచి మురుగు జలాలను నేరుగా చెరువులోకి వదిలిపెడుతున్నారని, ఎస్టీపీలు ఏర్పాటు చేసుకున్న నిర్మాణ సంస్థలు వాటి నిర్వహణను గాలికి వదిలివేయడంతో చెరువు కలుషితమౌతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు స్థానిక పర్యావరణ ప్రేమికులు కొందరు పలుమార్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శనివారం హైడ్రా కాలుష్య నివారణ శాఖ అధికారిణి శ్రీవల్లి తెల్లాపూర్ మేళ్ల చెరువును తనిఖీ చేశారు. చెరువుపై భాగంలోని ఎలియన్స్ స్పేస్ స్టేషన్, సంకల్ప హోమ్స్, నివి ప్రాపర్టీల ఎస్టీపీలు, చెరువులో కలుపుతున్న డ్రైనేజీలను ఆమె పరిశీలించారు. చెరువు నీటి నమూనాలను సేకరించారు. రాజుయాదవ్ అనే నాయకుడు చెరువులో నిర్మాణానికి యత్నిస్తున్నట్టు ఆమె గుర్తించారు. అలాగే సైబర్ కాలనీ (బీహెచ్ఈఎల్ కాలనీ) రాజ్‌పుష్ప విల్లాస్ గేటెడ్ కాలనీల్లోని మురుగు నీరు చెరువులోకి చేరుతుందని స్థానికులు శ్రీవల్లికి వివరించడంతో ఈ నివేదికలను హైడ్రాకు అందిస్తామని ఆమె తెలిపారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం


అలంకరణలో దర్శనం ఇచ్చిన వేంకటేశ్వరస్వామి

చందానగర్, ఫిబ్రవరి8 (ఆంధ్రజ్యోతి): చందానగర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామి వారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, పుష్పాలంకరణ అనంతరం పద్మావతి, అలివేలు మంగ సమేత వేంకటేశ్వరస్వామికి ఆగమన శాస్త్రయుక్తంగా వేద పండితులు కల్యాణం నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజల్లో పాల్గొన్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా అలయ ప్రధాన అర్చకులు సుదర్శనం సత్యసాయి మాట్లాడుతూ, భక్తి భావం గల జీవితం, క్రమశిక్షణ జీవితానికి నిదర్శనం అన్నారు. ప్రతి ఒక్కరు తమకు నచ్చిన దైవాన్ని పూజించాలని కోరారు. కార్యక్రమంలో అలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


కేపీహెచ్‌బీలోని ప్రభుత్వ మీసేవా కేంద్రంలో తెలుసుకుంటున్న ప్రజలు

కొత్త రేషన్‌కార్డుల కోసం ఎదురు చూపులు

● ప్రకటన ఇచ్చినా ప్రయోజనం లేకపాయే!

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : రేషన్‌కార్డుల కోసం ఏడాది కాలంగా ఎదురుచూస్తున్న వారికి మరోసారి నిరాశే ఎదురైంది. ప్రజాపాలనలో ఆరు గ్యారంటీల్లో రేషన్‌కార్డు లేదు. కానీ తెల్లకాగితంపై రాసివ్వమంటే కూకట్‌పల్లి నియోజకవర్గంలో వేలమంది దరఖాస్తు చేసుకున్నా ఇప్పటికీ అతీగతీ లేదు. 2024 చివర్లో జరిగిన సమగ్ర కుటుంబ సర్వేలో తెల్లరేషన్ కార్డు లేదని రాసిచ్చినా దానికి జవాబు లేదు. తాజాగా ఈ నెల 7న సివిల్ సప్లయ్ కమిషన్ కొత్త రేషన్ కార్డులు, ఉన్న వాటిలో మార్పుచేర్పులకు అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో పేద ప్రజలు ఎంతో సంతోషించారు. దీన్ని చూసిన జనం మీ సేవా కేంద్రాలకు శనివారం పరిగెత్తారు. కానీ మాకు ఎలాంటి సమాచారం లేదు. ఎప్పుడు ఇస్తారో మాకే తెలియదంటూ మీసేవ కేంద్రాల వారు జవాబు ఇవ్వడంతో వచ్చిన వారు నిరాసతో వెనుదిరిగారు. కేపీహెచ్‌బీ, బాలాజీనగర్ డివిజన్ల పరిధిలోని ప్రభుత్వ మీసేవాతో పాటు ప్రైవేటు మీసేవా కేంద్రాలకు వచ్చారు. కొన్ని చోట్ల దరఖాస్తులు కూడా ఇవ్వగా ఆన్‌లైన్‌లో ఎంటర్ చేద్దామంటే ఆప్షన్ లేకపోవడంతో విషయం చెప్పి వారిని పంపించామని ఓ ప్రైవేటు మీ సేవా సెంటర్ ఉద్యోగి తెలిపారు. గతంలో పెట్టుకున్న వాటికే గతిలేదు.. ఏదో స్థానిక సంస్థలకు ఎన్నికల సమయం వచ్చిందని ఆప్షన్ ఇచ్చి ఉంటారని ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ వెనుదిరగడం కన్పించింది.

అప్పు తీర్చలేక తల్లి ఆత్మహత్య


కనకరత్నం (ఫైల్)

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : కూతురు పెళ్లి కోసం తెచ్చిన అప్పు తీర్చలేక ఓ తల్లి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై దీక్షిత తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లాకు చెందిన బీశెట్టి కనకరత్నం (46) భర్త సత్తిబాబు కూకట్‌పల్లిలోని సుమిత్రానగర్‌లో ఓ ఇంటికి వాచ్‌మన్‌గా పని చేస్తున్నారు. కుమారుడు మేస్త్రీ పనిచేస్తుండగా.. ఆమె ఇంటి వద్దనే ఉంటూ ఇంటి పనులు చూసుకుంటోంది. కొన్నేళ్ల క్రితం కూతురు పెళ్లి కోసం చేసిన అప్పులు తీర్చలేక మనోవేదనకు గురవుతూ, ఆమె బాధపడుతుండేది. ఇదే క్రమంలో శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమె నివాసం ఉండే గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అయ్యో.. బక్షికుంట..!

● అపరిశుభ్ర వాతావరణానికి నిలయంగా మారిన చెరువు
● డ్రైనేజీ నీరు కలిసి దుర్గంధంగా మారిన వైనం
● సుందరీకరణ కోసం మొరపెట్టుకుంటున్న కాలనీల వాసులు


దుర్గంధంగా మారిన బక్షికుంట చెరువు

చందానగర్, ఫిబ్రవరి8 (ఆంధ్రజ్యోతి): బక్షికుంట చెరువు మురికికూపంగా మారింది. చెరువులోకి డ్రైనేజీ నీరు కలవడంతో నీరు కలుషితమై దుర్గంధంగా మారి అపరిశుభ్ర వాతావరణానికి నిలయంగా మారింది. దీంతో ప్రకృతి ప్రేమికులు, పరిసర ప్రాంత కాలనీవాసుల ఆశలు నిరాశగా మారాయి. నిత్యం ఈగలు, దోమలు పరిసర ప్రాంతకాలనీలోని ఇండ్లలోకి స్వైరవిహారం చేస్తూ టైఫాయిడ్, మలేరియా, డెంగీ వ్యాధులకు కారకంగా మారాయి. ప్రకృతి సిద్ధమైన వాతావరణాన్ని నగరవాసులకు అందించాలనే ముఖ్యఉద్దేశ్యంతో బైరెడ్డి ఫౌండేషన్ ముందుకు వచ్చి జీహెచ్ఎంసీ సహకారంతో ఓ చెరువును దత్తత తీసుకుని, చందానగర్ సర్కిల్ రాజేందర్‌నగర్ సమీపాన ఉన్న బక్షికుంట చెరువును సుందరీకరణ చేపట్టింది. ఎగువ ప్రాంతం నుంచి వచ్చే మురుగునీరు చెరువులోకి రాకుండా మళ్లించింది. చెరువు కట్ట ఎత్తును పెంచి వాకింగ్ ట్రాక్, మొక్కలను ఏర్పాటు చేసింది. గత వర్షాకాలంలో వర్షం నీటితో చెరువు నిండింది. పల్లె వాతావరణాన్ని తలపించే విధంగా చెరువు తయారయ్యింది. వర్షాకాలం అనంతరం చెరువులోకి మురుగు చేరడంతో తీవ్ర దుర్గంధంగా మారడంతో సురక్షాకాలనీ, ఎన్‌క్లేవ్, సత్య ఎన్‌క్లేవ్ కాలనీల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువులోకి మురుగునీరు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులను వారు వేడుకుంటున్నారు.

చర్యలు తీసుకుంటాం..

ఈ విషయంపై నా దృష్టికి రాలేదు. అని శాఖల అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటా.

- రాజశేఖర్, హైడ్రా శేరిలింగంపల్లి జోన్ ఇన్‌స్పెక్టర్

మురుగురాకుండా చర్యలు తీసుకోవాలి



చెరువును సుందరీకరణ చేసేందుకు బైరెడ్డి ఫౌండేషన్ ముందుకు రావడంతో సంతోషం కలిగింది. గత వర్షాకాలం అనంతరం డ్రైనేజీ నీరు చెరువులోకి రావడంతో పరిసరాలన్నీ దుర్గంధంగా మారాయి. చిన్నారులు చెరువు కట్టపై ఏర్పాటు చేసిన ఆటవస్తువులతో ఆడుకుంటుంటే ఆనందం కలిగింది. ప్రస్తుతం ఆ వాతావరణం లేదు.

- వెంకట్‌రెడ్డి, రాజేందర్‌నగర్

గత వాతావరణం తీసుకురండి



చెరువు సుందరీకరణలో భాగంగా చెరువు కట్ట ఎత్తు, విస్తరణ చేసి మొక్కలు నాటి పచ్చదనాన్ని నింపారు. చెరువులో స్వచ్ఛమైన వర్షపు నీరు నిలిచేలా బైరెడ్డి ఫౌండేషన్ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తయారు చేసింది. ఆ వాతావరణాన్ని ఇప్పుడు తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలి.

- శివకుమార్, స్థానికుడు

లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ


సీఎం రిలీఫ్‌ఫండ్ మంజూరి పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, ఫిబ్రవరి8 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన శేరిలింగంపల్లి పాపిరెడ్డి కాలనీకి, ఆల్విన్‌కాలనీ డివిజన్ సాయిచరణ్ కాలనీకి చెందిన మనోజ్‌కుమార్, భీమరాజుకు సీఎం రిలీఫ్‌ఫండ్ మంజూరయింది. రూ.3లక్షలు, రూ.1.50 లక్షల మంజూరి పత్రాలను శనివారం లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అందజేశారు. ప్రజా సంక్షేమమే ప్రభు త్వ లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు సాంబయ్య, ఖాసీం, లియాకత్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్యూర్‌ఓ నేచురల్ స్టోర్ ప్రారంభం

వివేకానందనగర్‌లో ఏర్పాటు చేసిన ప్యూర్‌ఓ నేచురల్ స్టోర్‌ను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శనివారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్యూర్‌ఓ నేచురల్ తమ 50 వ స్టోర్‌ను ఇక్కడ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. స్వచ్ఛమైన, నాణ్యమైన పండ్లు, కూరగాయలు వినియోగదారులకు అందించి వారి మన్ననలు పొందాలన్నారు.

అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీ


గోకుల్‌ప్లాట్స్‌లో సీసీరోడ్డు పనులు పరిశీలిస్తున్న పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్, ఫిబ్రవరి8 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ డివిజన్ గోకుల్‌ప్లాట్స్ కాలనీలో రూ.93.50 లక్షలతో జరుగుతున్న సీసీరోడ్డు పనులను శనివారం అర్ధరాత్రి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీపడే ప్రసక్తి లేదని, నాణ్యత లేకుండా పనులు చేసే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజాధనం వృథాకాకుండా అభివృద్ధి పనులపై అధికారుల నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ఏఈ ప్రశాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ జగదీష్, నాయకులు బ్రిక్ శ్రీనివాస్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా రాజశేఖరరెడ్డి



హైదర్‌నగర్, ఫిబ్రవరి8 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా రాజశేఖరరెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. రెండు రోజుల క్రితం ఆయనను నియమిస్తూ సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వరరావును సైబరాబాద్ ట్రాఫిక్ కంట్రోల్ విభాగానికి బదిలీ చేయగా గచ్చిబౌలి ట్రాఫిక్ సీఐగా విధులు నిర్వహిస్తున్న రాజశేఖరరెడ్డిని కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణ కృషిచేస్తానని తెలిపారు.

పరిశోధన అవసరాలకు ఇన్‌ఫ్లిబ్‌నెట్

● రీసెర్చ్ స్కాలర్స్ అవసరాలకు సింగిల్ పాయింట్ యాక్సెస్
● జేఎన్‌టీయూ ఐక్యూఏసీ డైరెక్టర్ గిరిధర్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): దేశంలోని ఉన్నత విద్యా సంస్థల్లో జరిగే పరిశోధన అవసరాల కు, పరిశోధకులకు స్థిరమైన మద్దతును అందించేందుకు ఇన్‌ఫ్లిబ్‌నెట్ (ఇన్ఫర్మేషన్ లైబ్రరీ నెట్‌వర్క్) సింగిల్ పాయింట్ యాక్సెస్‌ను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) అందుబాటులోకి తెచ్చిందని జేఎన్‌టీయూ ఇంటర్నల్ క్వాలిటీ అసెస్‌మెంట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ గిరిధర్ తెలిపారు. వర్సిటీలోని యూజీసీ ఆడిటోరియంలో రీసెర్చ్ స్కాలర్స్ కోసం నిర్వహిస్తున్న వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడుతూ.. ఇన్‌ఫ్లిబ్‌నెట్ సెంటర్ ద్వారా పరిశోధనలకు అవసరమైన లిటరేచర్‌ను శోధించడం, నిల్వచేయడం, నిర్వహించేందుకు ఇన్‌ఫ్లిబ్‌నెట్ ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేసిందన్నారు. మిలియన్ల కొద్దీ స్కాలర్స్‌కు అవసరమైన సమాచారాన్ని అందించడమే లక్ష్యంగా ఇన్‌ఫ్లిబ్‌నెట్ సెంటర్ వేదికలను రూపొందించారని, శుద్ధ్ సింధు, గంగ, గంగోత్రి, చక్ర, శుద్ధి, పీజీ పాఠశాల, విద్వాన్ వంటి వేదికల ద్వారా పరిశోధనకు అవసరమైన తాజా టూల్స్‌ను, అవసరమైన మద్దతును ఈ వేదికనుంచి పొందేందుకు వీలు కల్పించారని వెల్లడించారు. పరిశోధనను మెరుగ్గా నిర్వహించడం, కీలక అంశాలపై అవగాహన, గైడ్, పరిశోధకుల మధ్య ఇంటరాక్టివ్ ప్లాట్‌ఫారమ్‌ను అందించడానికి కూడా ఈ సెంటర్ తోడ్పడనుందని పేర్కొన్నారు. యూనివర్సిటీలలో పరిశోధన ధోరణిని అర్థం చేసుకోవడానికి, కార్యకలాపాల నిర్వహణ కోసం ఒక పోర్టల్‌ను అందించడం రీసెర్చ్ స్కాలర్స్‌కు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. సోషల్ సైన్సెస్, ఫైన్‌ఆర్ట్స్, నాచురల్ అండ్ మ్యాథమేటిక్స్ సైన్సెస్ వంటి సుమారు 70 అంశాల్లో పరిశోధనలకు అవసరమైన సమాచారాన్ని నిపుణులో ఇన్‌ఫ్లిబ్‌నెట్ పోర్టల్‌లో పొందుపరిచారని వెల్లడించారు. సుమారు 1,150 విద్యా సంస్థలకు చెందిన 1.79లక్షల మంది స్కాలర్స్ ఈ పోర్టల్ ద్వారా సేవలు పొందుతున్నారని చెప్పారు. ఇన్‌ఫ్లిబ్‌నెట్ పోర్టల్‌లో మొత్తం 5.85 లక్షల థీసిస్ అందుబాటులో ఉన్నాయని, ఇందులో జేఎన్‌టీయూ నుంచి 2,074 థీసెస్‌ను అప్‌లోడ్ చేశామన్నారు. కొత్తగా పీహెచ్‌డీ అడ్మిషన్లు పొందిన రీసెర్చ్ స్కాలర్స్ తమ పరిశోధనలను మరింత నాణ్యతగా పూర్తిచేసేందుకు ఇన్‌ఫ్లిబ్‌నెట్ సెంటర్ ఉపకరిస్తుందని సూచించారు.

అందుబాటులో ప్రధాన డేటాబేస్

ఇన్‌ఫ్లిబ్‌నెట్ ప్లాట్‌ఫామ్‌పై విద్వాన్ పేరిట దేశంలోని బోధన, పరిశోధనలో విద్యా సంస్థలు, ఆర్‌అండ్‌డీ సంస్థల్లో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు, ఇతర ఫ్యాకల్టీ సభ్యుల ప్రొఫైల్స్‌తో ప్రధాన డేటాబేస్‌ను అందుబాటులో ఉంచారు. వివిధ రంగాలకు చెందిన నిపుణుల నేపథ్యం, చిరునామా, వారి అనుభవం, స్కాలర్స్ ప్రచురణలు, నైపుణ్యాలు, విజయాలు, గుర్తింపు మొదలైన ముఖ్యమైన సమాచారాన్ని అందిస్తుంది. నేషనల్ మిషన్ ఆన్ ఎడ్యుకేషన్ ఆర్థిక సహకారంతో ఈ ఇన్ఫర్మేషన్ లైబ్రరీ నెట్‌వర్క్ సెంటర్‌లో డేటాబేస్‌ను అభివృద్ధి చేశారు. ఇక్కడ ఎవాల్యుయేషన్ విధానాలను కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, నిపుణుల పర్యవేక్షణలో డేటాబేస్ భద్రంగా ఉండనుంది.

ఉచితంగా రీసెర్చ్ సాఫ్ట్‌వేర్ సర్వీస్

దేశంలోని అన్ని విద్యాసంస్థలకు పరిశోధనలకు సంబంధించి అవసరమైన సాఫ్ట్‌వేర్ సర్వీసెస్‌ను అందుబాటులో ఉంచారు. హెచ్‌ఆర్ వ్యవస్థ, కోర్సు నిర్వహణ, గ్రాంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఇన్‌స్టిట్యూషనల్ రిపోజిటరీ, ఓపెన్, కమర్షియల్ సైటేషన్ డేటాబేస్‌లు, ప్రస్తుత పరిశోధన నిర్వహణ వ్యవస్థను ఏకీకృతం చేయడానికి ఇది సహకరిస్తుంది. ఈ పోర్టల్‌లో ఉన్న సమాచారాన్ని సాంఘిక శాస్త్రాలు, కళలు, లలిత కళలు, మానవీయ శాస్త్రాలు, సహజ గణిత శాస్త్రాలు, భాషాశాస్త్రం, భాషల అన్ని విభాగాలలో విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యా సంస్థలలో పనిచేస్తున్న సబ్జెక్టు నిపుణులు అభివృద్ధి చేశారు.


పల్లకీసేవ చేస్తున్న ఆలయ అర్చకులు

వైభవంగా రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవం

రాయదుర్గం, ఫిబ్రవరి8 (ఆంధ్రజ్యోతి): నానక్‌రామ్‌గూడలోని రంగ్‌బాగ్‌లో జరుగుతున్న శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం స్వామివారి కల్యాణోత్సవం, ఊంజల ఉత్సవాలను కన్నుల పండువలా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం, అర్చనలు నిర్వహించారు. ఉదయం 7.30 గంటలకు బాలభోగం కార్యక్రమాలతో ప్రారంభమయ్యే ఉత్సవాలలో అర్చన, బలిహరణ, ఆరాధన, సామూహిక విష్ణు సహస్రనామ పరాయణం, పల్లకీసేవ, నీరాజనం, అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ వంటి కార్యక్రమాలను రాత్రి 10 గంటల వరకు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో ఆలయ అర్చకులతో పాటు భక్తులు పాల్గొన్నారు.



ఉత్సాహంగా ఒడిశా క్రాఫ్ట్‌మేళా

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి):మాదాపూర్‌లోని శిల్పారామంలో జరుగుతున్న ఒడిశా ఫుడ్ అండ్ క్రాఫ్ట్‌మేళా ఉత్సాహంగా సాగుతోంది. ఈ మేరకు శనివారం రెండోరోజు సాయంత్రం కళాకారులు ఒడిశా సంప్రదాయ నృత్యాలు చేసి అలరించారు. అలాగే అక్కడి జీవన విధానాలు, చేతివృత్తులపై ప్రదర్శనల ద్వారా తెలియజేశారు. కాగా మేళాలో భాగంగా ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్స్ కొనుగోలుకు నగరవాసులు ఆసక్తి చూపిస్తున్నారు.



మీర్‌పేట్‌లో చైన్ స్నాచర్ అరెస్టు

● 20గ్రాముల బంగారు గొలుసు, బైకు స్వాధీనం

సరూర్‌నగర్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఇటీవల మీర్‌పేట్‌లో వృద్ధురాలి మెడలో నుంచి బంగారు గొలుసు లాక్కుని పారిపోయిన దొంగను పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలోని మామిడికుదురు గ్రామానికి చెందిన జల్లి ప్రేమ్‌కుమార్ అలియాస్ ప్రేమ్ అలియాస్ సన్నీ(28) బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని గాంధీనగర్ సమీపంలోగల శ్రీనిలయటౌన్‌షిప్ కాలనీలో అద్దెకు ఉంటూ పెస్ట్ కంట్రోల్ స్ప్రేలో చేస్తున్నాడు. ప్రేమ్ సులువుగా డబ్బు సంపాదించడానికిగాను చోరీబాట ఎంచుకున్నాడు. ఈ క్రమంలో ఈనెల 3వ తేదీ మీర్‌పేట్‌లోని టీఎస్‌ఆర్‌నగర్ కాలనీలో గల ఓ షాపుకు వెళ్లి ఒంటరిగా ఉన్న ఉడుతల యాదమ్మ అనే వృద్ధురాలి మెడలోని బంగారు మంగళసూత్రం తెంపుకుని ఉడాయించాడు. బాధితురాలి చెయిన్‌ను గట్టిగా పట్టుకోవడంతో సగం భాగం ఆమె చేతిలోనే ఉండిపోగా మిగతా సగం నిందితుడు తస్కరించుకుపోయాడు. బాధితురాలు ఫిర్యాదు మేరకు మీర్‌పేట్ పోలీసులు సీసీ టీవీ ఫుటేజీల ఆధారాలతో నిందితుడు ప్రేమ్‌ను శనివారం రిమాండ్‌కు తరలించారు. అతడి నుంచి 20 గ్రాముల బంగారు గొలుసు, ఒక ప్యాషన్ ప్లస్ బైకు(మొత్తం సుమారు రూ.2లక్షలు) స్వాధీనం చేసుకున్నట్టు ఇన్‌స్పెక్టర్ నాగరాజు తెలిపారు.

నేడు బీ.ఎడ్ వెబ్ ఆప్షన్‌కు చివరి తేది

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): డా. బి.ఆర్. అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం-2024 సంవత్సరానికి బి.ఎడ్ (ఓడియల్) వెబ్ ఆప్షన్ ఆన్‌లైన్‌లో నమోదుకు చివరి తేది ఫిబ్రవరి 9 అని విద్యార్థి సేవల విభాగం డైరెక్టర్ డా.వై.వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. బి.ఎడ్ (ఓడియల్) ప్రవేశ పరీక్ష 2024లో అర్హత సాధించిన అభ్యర్థులు వెబ్ ఆప్షన్ కోసం రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. స్కాన్ చేసిన సర్టిఫికెట్లు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి నిర్ధారిత రుసుం ఫిబ్రవరి 9వ తేది లోపు చెల్లించాలని సూచించారు. వివరాలకు 040-23680333/444/544 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని, లేదా విశ్వవిద్యాలయ పోర్టల్ www.braouonline.in లేదా www.braou.ac.in సందర్శించాలని సూచించారు.

ఢిల్లీలో విజయంపై బీజేపీ సంబరాలు



వివేకానందనగర్‌లో బీజేపీ శ్రేణుల సంబరాలు


సంబరాల్లో పాల్గొన్న బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్

హైదర్‌నగర్,ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంతో పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగి తేలారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. వివేకానందనగర్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో డివిజన్ అధ్యక్షుడు వంశీ, శంకర్, నర్సింగ్‌రావు, గోపాలరావు, శ్రీహరియాదవ్, లలితరెడ్డి లక్ష్మణ్, రవీందర్, రేణుక, మమత కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు.

శేరిలింగంపల్లిలో...

మియాపూర్, ఫిబ్రవరి8 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో బీజేపీ విజయకేతనం ఎగురవేయడంతో శేరిలింగంపల్లి, మియాపూర్‌లో ఆ పార్టీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ నాయకత్వంలోని బీజేపీ విజయకతనం ఎగురవేయడం సంతోషంగా ఉందన్నారు.

టెలికామ్‌నగర్‌లో...

రాయదుర్గం, ఫిబ్రవరి8 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో బీజేపీ పార్టీ విజయం సాధించటంతో గచ్చిబౌలిలోని టెలికామ్‌నగర్‌లో ఆ పార్టీలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దర్మగారి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో దినేష్, రవీందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

పేదలకు భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

● శాసన సభ విప్, ఎమ్మెల్యే

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : నిరుపేదల ఆరోగ్యానికి భరోసా సీఎం రిలీఫ్ ఫండ్ అని బీఆర్ఎస్ శాసనసభ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని పేట్‌బషీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజవర్గానికి చెందిన దేవమ్మ బస్తీకి చెందిన వై.రమేష్, సూరారం కాలనీ ఎస్టీఆర్ కాలనీకి చెందిన సునందలు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధులను మంజూ చేయించారు. మంజూరైన ఒకలక్షా 75వేల ఎల్‌ఓసీ పత్రాలను బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సత్యనారాయణ, జగద్గిరిగుట్ట, సుభాష్‌నగర్ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పోలీస్ శ్రీకాంత్, ఇందిరారెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మరో కార్యక్రమంలో

గాజులరామారంలోని రాజీవ్‌గాంధీనగర్ నల్లగుట్టపై వెలిసిన భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం 24వ ద్వాదశ జ్యోతిర్లింగాల శివపూజ మహోత్సవ పోస్టర్‌ను ఆలయ కమిటీ సభ్యులు, చైర్మన్ దూదిమెట్ల సోమేష్ యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ జె.కె. శేఖర్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు విజయ్‌రామ్‌రెడ్డి, పరశు శ్రీనివాస్‌యాదవ్, పుప్పాల భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు పెంటయ్య, సురేష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రెడ్డిబోయిన మల్లేష్‌యాదవ్, యాదిలాల్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

టీజీఎస్ ఆర్టీసీ జీడిమెట్ల డిపో డీసీ ఉద్యోగుల సంక్షేమసంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ శనివారం పేట్‌బషీరాబాద్ క్యాంప్ కార్యాలయంలో సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మల్లయ్య, ముఖ్య సలహాదారుడు ఎండి మధర్, చెన్నయ్య, రమ్య, రాజు, ముద్దం మహేష్ యాదవ్, రాజుగౌడ్, మల్లేష్, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

నేవీ విభాగంలో ప్రతిభ కనబరిచిన మేఘాంశ్

దుండిగల్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 1 నుంచి 28 వరకు ఢిల్లీలో ఆల్‌ఇండియా ఆర్‌డీసీ 25 క్యాంప్ జరిగింది. దీనిలో బాచుపల్లి వీఆర్ఎస్ వీజే స్కూల్‌కు చెందిన మేఘాంశ్‌కు జూనియర్ జేడీ నేవీ విభాగంలో ప్రతిభ కనబరిచి, నాలుగోస్థానం దక్కించుకున్నాడు. అతడు 4న హైదరాబాద్‌కు తిరిగిరావడంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ విద్యార్థికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మేఘాంశ్‌ను స్కూల్ యాజమాన్యం ఎగ్జిక్యూటీవ్ ట్రస్టీ రమణశ్రీ, కోచ్ భానుప్రకాష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు.



మేఘాంశ్‌కు మెమెంటోను అందజేస్తున్న ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ రమణశ్రీ



కెంఎం ప్రతాప్‌గౌడ్‌కి కరపత్రాన్ని అందజేస్తున్న దళిత నాయకులు

రాజ్యాంగాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలి

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశాల్లో పొందపరిచేలా చూడాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు కెంఎం ప్రతాప్‌గౌడ్‌ని కలిసి దళిత నాయకులు కరపత్రాన్ని అందజేశారు. స్పందించిన ప్రతాప్‌గౌడ్ పార్టీ దృష్టికి తీసుకువెళ్లి, పొందుపరిచేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్‌ఇండియా దళితసేన అధ్యక్షులు డాక్టర్ అవిజే జేమ్స్, మాజీ కౌన్సిలర్ ఏసురత్నం, అమర్‌బాబు, సత్తెయ్య, జీజే. రత్నం ఉన్నారు.



పోస్టర్ విడుదల

కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో 10న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు. మహాధర్నా కార్యక్రమ పోస్టర్‌ను ప్రగతినగర్ సుందరయ్య భవన్‌లో ప్రజా సంఘాల నాయకులు ఎం చంద్రశేఖర్, ఎం బాలాపీర్ విడుదల చేశారు.

- దుండిగల్ (ఆంధ్రజ్యోతి)

క్యాంటీన్ స్థలాల్లో స్ర్కాప్ దుకాణాలు!

● అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా క్యాంటిన్లు

● పట్టించుకోని టీజీఐఐసీ అధికారులు



మజ్దూర్ క్యాంటీన్‌లో స్ర్కాప్ దుకాణం



అక్రమంగా నడుస్తున్న క్యాంటీన్

జీడిమెట్ల, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): కార్మికుల సంక్షేమానికి కేటాయించిన క్యాంటీన్లు నేడు స్ర్కాప్ దుకాణాలుగా మారిపోతున్నాయి. వీరికి కేటాయించిన స్థలాన్ని ప్లాట్లుగా చేసి విక్రయించడానికి నిర్వాహకులు సన్నద్ధమవుతున్నారు. జీడిమెట్ల పారిశ్రామికవాడలో వేలాదిమంది కార్మికులు పని చేస్తుంటారు. వీరికి భోజనం, టిఫిన్ ఇతర సౌకర్యాల కోసం టీజీఐఐసీ అధికారులు పరిశ్రమలకు స్థలాన్ని కేటాయించినట్లుగానే, క్యాంటీన్ నిర్వహణకు కూడా స్థలాన్ని కేటాయించారు. వీటికి మజ్దూర్ క్యాంటీన్‌గా నామకరణం చేశారు. జేఈటీఎల్ రోడ్డులోని ఈ క్యాంటీన్ కాలక్రమేణా మూలనపడింది. నిర్వాహకులు ఈ స్థలంలో తూతూమంత్రంగా టీ దుకాణం ఏర్పాటుచేసి, కొంత భాగాన్ని స్ర్కాప్ దుకాణం నిర్వహిస్తున్నారు. గతంలో ప్లాట్లుగా చేసి విక్రయించడానికి నిర్వాహకులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఈ విషయాన్ని టీజీఐఐసీ అధికారుల దృష్టికి రాగా, ప్లాట్ల దందాను అడ్డుకున్నారు. అయినా నిర్వాహకులు ఈ స్థలం తమదేనంటూ విక్రయించడానికి తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారు. ప్రస్తుతం పారిశ్రామికవాడలో కార్మికులకు కనీసం భోజనం, టిఫిన్ చేయడానికి ఎలాంటి సౌకర్యాలు లేవు. భోజనం, టిఫిన్ చేయాలంటే షాపూర్‌నగర్ రావాల్సి ఉంటుంది. మజ్దూర్ క్యాంటీన్ సక్రమంగా నిర్వహిస్తే పారిశ్రామికవాడలోని వందలాది పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు ఎంతో లాభం చేకూరుతుంది.

కబ్జా కోరల్లో చిన్న క్యాంటిన్లు

కార్మికుల సంక్షేమం కోసం గతంలో టీజీఐఐసీ అధికారులు జీడిమెట్ల, గాంధీనగర్ పారిశ్రామికవాడల్లోని వివిధ ప్రాంతాల్లో చిన్న క్యాంటీన్లను కొంత ఫీజు వసూలు చేసి కొందరు వ్యక్తులకు కేటాయించారు. కొంతకాలంపాటు ఫీజు వసూలు చేసిన అధికారులు, సర్వీస్ సొసైటీ పాలకులు ప్రస్తుతం వీటివైపు కన్నెత్తి చూడకపోవడం, ఫీజు వసూలు చేయడంలో అశ్రద్ధ వహిస్తున్నారు. దీంతో నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం అసాంఘిక కార్యకలాపాలకు ఇవి అడ్డాలుగా మారి మద్యం, గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయని పలువురు పారిశ్రామికవేత్తలు పేర్కొంటున్నారు. పారిశ్రామికవాడల్లో నడుస్తున్న మజ్దూర్, ఇతర చిన్న క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతలను పట్టించుకోవాల్సిన టీజీఐఐసీ అధికారులు, ఐలా సర్వీస్ సొసైటీ సభ్యులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వానికి చేరాల్సిన ఫీజును కూడా వసూలు చేయకుండా వదిలేయడం వెనుక ఉన్న మతలబు ఏమిటనేది అర్థం కావడంలేదని స్థానికులు పేర్కొంటున్నారు. అనేక మంది క్యాంటీన్లు, పరిశ్రమల నిర్వహణ పేరుతో సబ్సిడీతో స్థలాలు పొంది కమర్షియల్‌కు వినియోగిస్తున్నా టీజీఐఐసీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఎందుకు ఉంటున్నారో అర్థం కావడం లేదని స్థానికులు అనుకుంటున్నారు. ఉషోదయ టవర్స్ వెనుక భాగంలో పరిశ్రమ కోసం కేటాయించిన స్థలలో అక్రమంగా కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కార్మికుల సంక్షేమం కోసం క్యాంటీన్‌లు సక్రమంగా నిర్వహించే చూడాలని కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన క్యాంటీన్ స్థలాల్లో ఎలాంటి వ్యాపారాలు నిర్వహించడానికి వీలు లేదు. ఎవరైనా అక్రమ వ్యాపారాలు సాగిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం. చిన్న క్యాంటీన్లను నిర్వహించే వారిపై కూడా దృష్టి పెడతాం. తప్పకుండా కార్మికులకు ఉపయోగపడేలా క్యాంటీన్లను పునరుద్ధరిస్తాం. కమర్షియల్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలను అడ్డుకుంటాం.

- నజీర్‌పాషా, ఐలా కమిషనర్



శిథిలావస్థల ఉన్న 55వ నంబర్ రోడ్డు



మట్టి, ఇసుకతో దర్శనమిస్తున్న టెంపుల్ రోడ్డు

గతుకుల రోడ్లతో ఇబ్బందులు

● రోడ్డును బాగు చేయాలని ప్రజల వేడుకోలు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్‌లో అంతర్గత రహదారులు అధ్వానంగా మారాయి. డివిజన్ పరిధి భగత్‌సింగ్‌నగర్‌లో కొన్ని సంవత్సరాల క్రితం వేసిన రోడ్లే దిక్కయ్యాయి. కొన్ని వీధుల్లో అసలు సీసీ రోడ్లు వేయలేదంటే అక్కడి వారి పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. భగత్‌సింగ్‌నగర్ దేవాలయం సమీపంలోని రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. రోడ్ నంబర్ 55లో గత సంవత్సరం భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్‌లు వేయించడానికి తవ్వి పనులు చేశారు కానీ ప్యాచ్‌వర్క్ చేయడం మరిచారు. గుంతలు, రోడ్డుపై పేరుకుపోయిన ఇసుకతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు తెలుపుతున్నారు. మా వీధులను బాగు చేయండి సారూ... అంటూ పలువురు వేడుకుంటున్నారు. అటు పాలకులు, ఇటు అధికారులు పట్టించుకోకపోవడం తో సమస్య తీవ్రతరమైందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి రోడ్లను బాగుచేయాలని కోరుతున్నారు.



పరిష్కరిస్తాం

ఈ విషయంపై గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డిని వివరణ కోరగా.. అంతర్గత రహదారులను పరిశీలిస్తాం. అత్యవసరమైన ప్రాంతంలో మరమ్మతులు చేయిస్తామని, అంచెలవారిగా రోడ్ల సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

- డీసీ మల్లారెడ్డి, గాజులరామారం

అప్పు తీర్చలేక తల్లి ఆత్మహత్య

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : కూతురు పెళ్లి కోసం తెచ్చిన అప్పు తీర్చలేక ఓ తల్లి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై దీక్షిత తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లాకు చెందిన బీశెట్టి కనకరత్నం (46) భర్త సత్తిబాబు కూకట్‌పల్లిలోని సుమిత్రానగర్‌లో ఓ ఇంటికి వాచ్‌మన్‌గా పనిచేస్తున్నారు. భర్త సెంట్రింగ్, కుమారుడు మేస్త్రీ పనిచేస్తుండగా.. ఆమె ఇంటి వద్దనే ఉంటూ ఇంటి పనులు చూసుకుంటోంది. కొన్నేళ్ల క్రితం కూతురు పెళ్లి కోసం చేసిన అప్పులు తీర్చలేక మనోవేదనకు గురవుతూ, ముగ్గురు కష్టపడుతున్నా అప్పులు తీరడం లేదని పదేపదే ఆమె బాధపడుతుండేది. ఇదే క్రమంలో శుక్రవారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఆమె నివాసం ఉండే గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



కనకరత్నం (ఫైల్)

మీర్‌పేట్‌లో చైన్ స్నాచర్ అరెస్టు

● 20గ్రాముల బంగారు గొలుసు, బైకు స్వాధీనం

సరూర్‌నగర్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఇటీవల మీర్‌పేట్‌లో వృద్ధురాలి మెడలో నుంచి బంగారు గొలుసు లాక్కుని పారిపోయిన దొంగను పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలోని మామిడికుదురు గ్రామానికి చెం దిన జల్లి ప్రేమ్‌కుమార్ అలియాస్ ప్రేమ్ అలియాస్ సన్నీ(28) బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని గాంధీనగర్ సమీపంలో గల శ్రీనిలయటౌన్‌షిప్ కాలనీలో అద్దెకు ఉంటూ పెస్ట్ కంట్రోల్ స్ప్రే(చెదల నివారణ మందు పిచికారీ) చేస్తున్నాడు. చెడు అలవాట్లకు బానిసైన ప్రేమ్ సులువుగా డబ్బు సంపాదించడానికిగాను చోరీబాట ఎంచుకున్నాడు. ఈ క్రమంలో ఈనెల 3వ తేదీ మధ్యాహ్నం మీర్‌పేట్‌లోని టీఎస్ఆర్‌నగర్ కాలనీలో గల ఓ దుస్తుల/గాజుల షాపుకు వెళ్లి షాపులో ఒంటరిగా ఉన్న ఉడుతల యాదమ్మ అనే వృద్ధురాలి మెడలోని బంగారు మంగళసూత్రం తెంపుకుని ఉడాయించాడు. బాధితురాలి చెయిన్‌ను గట్టిగా పట్టుకోవడంతో సగం భాగం ఆమె చేతిలోనే ఉండిపోగా మిగతా సగం నిందితుడు తస్కరించుకుపోయాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన మీర్‌పేట్ పోలీసులు సీసీ టీవీ ఫుటేజీలు, ఇతర సాంకేతిక ఆధారాలతో నిందితుడు ప్రేమ్‌ను శనివారం అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. అతడి నుంచి 20 గ్రాముల బంగారు గొలుసు, ఒక ప్యాషన్ ప్లస్ బైకు(మొత్తం సుమారు రూ.2లక్షలు) స్వాధీనం చేసుకున్నట్టు ఇన్‌స్పెక్టర్ నాగరాజు తెలిపారు.

రేషన్‌కార్డు దరఖాస్తు కోసం భారీగా రాక

సైట్ ఓపెన్ కాక తిప్పి పంపిన నిర్వాహకులు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఎంతోమంది నిరుపేదలు ఆతృతగా ఎదురు చూసిన రోజు రానే వచ్చిందని సంబురపడ్డారు. అయితే శనివారం ఉదయం 10 గంటలకే ప్రజలు కార్డు దరఖాస్తు చేసుకునేందుకు మీసేవ కేంద్రాలకు భారీగా చేరుకున్నారు. వివరాలతో కూడిన పత్రాలను మీసేవ నిర్వాహకులకు అందజేయగా సైట్ ఓపెన్ కావడం లేదని గ్రహించారు. మరోగంట తర్వాత కూడా ఓపెన్ కాకపోవడంతో నిర్వాహకులు ప్రజలను తిరిగి పంపించడంతో వారిలో నిరుత్సాహం నెలకొంది. రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబాలు మావని, ఉత్తుత్తి ప్రకటనల వల్ల తాము ఒకరోజు కూలి డబ్బులను నష్టపోవాల్సి వచ్చిందని పలువురు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సరైన నిర్ణయం తీసుకుని రేషన్‌కార్డులు ఇచ్చేలా చూడాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

డబ్బులు ఖర్చే కాని..



రేషన్‌కార్డు కోసం మీసేవా కేంద్రంలో రెండుసార్లు దరఖాస్తు చేసినా ఇంతవరకు అధికారుల సమాధానం రాలేదు. ప్రభుత్వం మరలా దరఖాస్తు చేసుకోవచ్చని తెలపడంతో శనివారం మీ సేవా కేంద్రానికి వెళ్లి ఆరా తీస్తే సైట్ పని చేయడం లేదని నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయంతో డబ్బులు ఖర్చే తప్ప కార్డు వచ్చింది లేదు.

- చిన్న, మహాదేవపురం



మిఠాయిలు తినిపించుకుంటున్న నాయకులు

బీజేపీ గెలుపు.. నాయకుల సంబరాలు

జీడిమెట్ల, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ ఢిల్లీలో చారిత్రాత్మక విజయం సాధించి 57 సీట్లతో కైవసం చేసుకున్న సందర్భంగా షాపూర్‌నగర్‌లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీజేపీ కార్యాలయం వద్ద నాయకులు బాణసంచాలు కాల్చారు.పెద్ద ఎత్తున మిఠాయిలు పంపిణీ చేసి, సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, రాష్ట్ర ఓబీసీ ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, జిల్లా ఉపాధ్యక్షులు బక్క శంకర్‌రెడ్డి, మాజీ కార్యవర్గ సభ్యులు వాసు, కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెత్త సమస్యకు చెక్ పెట్టాలి

● భగత్‌సింగ్‌నగర్‌లో పేరుపోతున్న చెత్త

● దోమల వ్యాప్తితో అనారోగ్యం పాలవుతున్న ప్రజలు

● పట్టించుకోని అధికారులు



భగత్‌సింగ్‌నగర్ నుంచి హెచ్‌ఎంటీ కాలనీకి వెళ్లే రోడ్డులో చెత్త కుప్పలు



చెత్త కుప్పలకు నిప్పంటించడంతో వెలువడుతున్న పొగ

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్‌లో పారిశుధ్య వ్యవస్థ అస్థవ్యస్తంగా మారింది. ఎక్కడ చూసినా చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయి. చెత్త వల్ల దోమలు వ్యాప్తిచెంది అనారోగ్యాల బారిన పడుతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చింతల్ డివిజన్ పరిధి భగత్‌సింగ్‌నగర్ పరిసరాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. కాలనీలోని సబ్‌స్టేషన్ మొదటి రోడ్డులో చెత్త కుప్పలు పేరుకుపోయాయి. అలాగే బస్తీ నుంచి హెచ్‌ఎంటీ కాలనీకి వెళ్లే మట్టిరోడ్డులో భారీగా చెత్త పేరుకుపోయింది. స్వచ్ఛ ఆటోలు చెత్తను తీసుకువెళ్లడానికి రాకపోవడంతో ప్రజలు అక్కడే చెత్తను పడేస్తున్నారని స్థానికులు తెలుపుతున్నారు. అదేవిధంగా బస్తీ హెచ్‌ఎంటీ అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉండటంతో ఈ చెత్త కుప్పలకు తోడు, దోమల బెడద ఎక్కువైందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే చెత్త కుప్పలకు పారిశుధ్య సిబ్బంది తరలించకుండా అక్కడే నిప్పు పెట్టి కాలుస్తుండడంతో పొగ వ్యాపిస్తోందని, దీంతో పిల్లలు, వృద్ధులు శ్వాసకోస సమస్యతో బాధపడుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. ప్రతిరోజూ చెత్తను సేకరించేలా పారిశుధ్య విభాగం అధికారులు కార్యాచరణతో నడుచుకోవాలని సూచిస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి చెత్త సమస్యకు చెక్ పెట్టాలని భగత్‌సింగ్‌నగర్ వాసులు వేడుకుంటున్నారు.

చర్యలు తీసుకుంటాం

ఈ విషయంపై గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డిని వివరణ కోరగా.. ప్రతిరోజూ చెత్తను సేకరించేలా స్వచ్ఛ ఆటోలను అప్రమత్తం చేస్తామన్నారు. అలాగే చెత్త కుప్పలకు నిప్పు పెట్టకుండా తరలించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పరిసరాలను శుభ్రం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తే పారిశుధ్య సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

- మల్లారెడ్డి, ఉప కమిషనర్, గాజులరామారం సర్కిల్

రోడ్డుపై అక్రమ వ్యాపారాలు

● పట్టించుకోని అధికారులు



రోడ్డుపైనే ఇసుక కుప్పలు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ పారిశ్రామికవాడలోని రహదారులను ఆక్రమించి ఇసుక వ్యాపారాలు సాగిస్తున్నారు. ఈ రహదారుల్లో నిత్యం వాహనాలు రాకపోకలతో రద్దీగా ఉంటుంది. అలాగే పరిశ్రమలకు ముడి సరుకులు తీసుకువచ్చే వాహనాలను రోడ్డుపైనే నిలిపి ఉంచడంతో కుదించుకుపోతుంది. దీంతో భారీ వాహనాలు వచ్చినప్పుడు ఎదురెదురుగా రాలేని పరిస్థితి నెలకొంటుందని వాహనదారులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాలీల్లో ఇసుక, కంకర తరలించే క్రమంలో అవి రోడ్డుపై పడుతుండటంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అంతేకాకుండా ప్రధాన రహదారుల్లో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి నిర్మాణాలు, రోడ్డును ఆక్రమించి ఇంటి నిర్మాణ సామగ్రి అమ్మకాలు జరుపుతున్నారు. రోడ్డు ఆక్రమణలపై ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు స్థానికంగా వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి రహదారులపై ఇసుక, కంకర విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.

చర్యలు తీసుకోవాలి

రోడ్డుపక్కన వ్యాపారులు చేస్తున్న వారిపై పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలి. రోడ్డు ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తున్న వారు ఎటువంటి అనుమతులు లేకుండానే అక్రమ దందా నిర్వహిస్తున్నారు. రోడ్లు ఆక్రమించి వ్యాపారాలు చేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే అక్రమ వ్యాపారుదారులపై చర్యలు తీసుకోవాలి.

- లక్ష్మణ్, స్థానికుడు

నేడు బీ.ఎడ్ వెబ్ ఆప్షన్‌కు చివరి తేది

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): డా. బి.ఆర్. అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం-2024 సంవత్సరానికి బి.ఎడ్ (ఓడియల్) వెబ్ ఆప్షన్ ఆన్‌లైన్‌లో నమోదుకు చివరి తేది ఫిబ్రవరి 9 అని విద్యార్థి సేవల విభాగం డైరెక్టర్ డా.వై.వెంకటేశ్వర్లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. బి.ఎడ్ (ఓడియల్) ప్రవేశ పరీక్ష 2024లో అర్హత సాధించిన అభ్యర్థులు వెబ్ ఆప్షన్ కోసం రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. స్కాన్ చేసిన సర్టిఫికెట్లు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి నిర్ధారిత రుసుం ఫిబ్రవరి 9వ తేది లోపు చెల్లించాలని సూచించారు. పూర్తి వివరాల కోసం 040-23680333/444/544 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని, లేదా విశ్వవిద్యాలయ పోర్టల్ www.braouonline.in లేదా www.braou.ac.in సందర్శించాలని సూచించారు.